## ఆశాలకు 15 వేల కనీస వేతనం చెల్లించాలి

**4వరోజు చెవిలో పూలు పెట్టి నిరసన తెలిపిన ఆశా కార్యకర్తలు**



**ఇటిక్యాల,సెప్టెంబరు 28 ప్రభాతవార్త:**తెలంగాణలో వైద్యారోగ్య శాఖలో పని చేస్తున్న ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 18 వేల జీతం చెల్లించాలని విధుల పట్ల ఒత్తిడి తగ్గించాలని డిమాండ్ చేస్తూ గురువారం 4వ రోజు చెవిలో పూలు పెట్టుకొని తహసిల్దార్ కార్యాలయం ముందు మండల ఆశా కార్యకర్తలు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ పారితోషికం కాకుండా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కనీస వేతనం 18 వేల రూపాయల జీతం చెల్లించాలని 5 లక్షల ప్రమాద భీమా సౌకర్యం, హెల్త్ కార్డులు, 32 రిజిస్టర్లను ప్రింట్‌చేసి ప్రభుత్వమే పంపిణీ చేయాలని, విధుల పట్ల అధికారుల వేధింపులు ఆపాలని ఆశా కార్యకర్తల డిమాండ్లను ప్రభుత్వం దిగివచ్చి పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరవధిక సమ్మెలో మండల ఆశా కార్యకర్తలు నాగేశ్వరమ్మ, సులోమతి, శారదమ్మ, రాణి, దీపిక, పద్మమ్మ, లక్ష్మి, మల్లేశ్వరి, రత్నకుమారి, రామకృష్ణమ్మ పాల్గొన్నారు.

## లంకాల గ్రామ రైతులకు మరోసారి చేయతనిచ్చిన బంగ్ల లక్ష్మికాంత్‌రెడ్డి



**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** నర్వ మండలం లంకాల్ గ్రామానికి చెందిన కుర్వ అమ్మన్న, నర్సింలు అనే రైతులు వారి పొలాల్లోకి వెళ్లే రైతులు కల్వర్టుల దగ్గర దాటడానికి మార్గం ఇబ్బందిగా ఉందని కల్వర్టుల దగ్గర సిమెంట్ పైపులు వేసుకుని దాటడానికిగాను వాళ్లు అడిగిన వెంటనే నర్వ సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు బంగ్లా లక్ష్మికాంత్‌రెడ్డి, రూ. 177,500 విలువగల పైపులను ఇప్పించారు. రైతులు అడిగిన వెంటనే సహాయ సహాకారాలు ఇచ్చిన బంగ్లా లక్ష్మికాంత్‌రెడ్డికి భగవంతుల వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అదేవిధంగా మాలాంటి పేద రైతులు లక్ష్మీకాంత్‌రెడ్డికి వెన్నుదన్నుగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో లంకాల విజయ్‌కుమార్, రాము, రాజు నర్వ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ రాములు, మాజీ వార్డు మెంబర్ నర్సమ్మ, జక్కన్నపల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

## కేటీఆర్ సభను విజయవంతం చేద్దాం రజక సంగం జిల్లా అధ్యక్షుడు విజయ్

**ఖిల్లాఘనాపురం,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త :**ఖిల్లాఘనాపురం నేడు వనపర్తి జిల్లా కేంద్రానికి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి వస్తున్న తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పర్యటనకు జిల్లా వ్యాప్తంగా ఉన్న రజకులందరూ పాల్గొనాలని రజక సంగం జిల్లా అధ్యక్షులు విజయ్ గురువారం మండల కేంద్రంలో స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో లోని పత్రికేయుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ రాష్ట్ర అవివృద్దే ద్యేయంగా ముందుకు సాగుతున్న కేటీఆర్ మన నియోజకవర్గానికి రావడం శుభసుచికం వనపర్తిలో మంత్రి నిరంజన్‌రెడ్డి చేసిన చేస్తున్న అభివృద్ది పనులు చూసి మన మంత్రిని పొగడక తప్పదు మన నియోజకవర్గంలో గతంలో ఎవ్వరు చెయ్యనివి చెయ్యలేనివి పలు అభివృద్ధి పనులను చేసి చూపించారు. అని పదికోట్లతో నిర్మించనున్న ఐటిటవర్ వనపర్తికి రోల్‌మాడల్‌గా నిలవనుంది అన్నారు. పది సంవత్సరాలలో ప్రజలకు అవసరమయ్యే పనులను మంత్రి చేశారు. రాబోవు రోజుల్లో మన నియోజకవర్గం ఓంతో అభివృద్ధి చెంద నుందన్నారు కావున నియోజకవర్గంలో ఉన్న గ్రామాల రజకులు అందరు అధిక సంఖ్యలో పాల్గొని కేటీఆర్ సభను విజయవంతం చెయ్యాలన్నారు.

## ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం నిర్ణయించాలి..

**సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి నాలుగో రోజు ఆశా వర్కర్ల సమ్మె**



**గండీడ్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** ఆశా వర్కర్ల సమ్మెలో భాగంగా గండీడ్ మండల కేంద్రానికి చెందిన సమ్మె శిబిరాన్ని సందర్శించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకనుగుణంగా ఆశాలకు ఫిక్స్ వేతనం రూ. 18 వేలు నిర్ణయించాలని పారితోషికాలను రద్దు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రమాద భీమా సౌకర్యం 5 లక్షలు కల్పించాలని ఆశాలకు రిటైర్మెంట్ బెనిఫిట్ అయిదు లక్షలు అమలు పరచాలని అన్ని రకాల సంక్షేమ పథకాలు ఆశాలకు ఇవ్వాలని, ఎఎన్ఎం, జీఎన్ఎం పోస్టుల్లో ఆశాలకు ప్రమోషన్లు కల్పించి వెయిటేజ్ మార్కులు నిర్ణయించాలని ఆశాలు చనిపోతే మట్టి ఖర్చుకు 50 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు నహీదా, కిష్టమ్మ, సత్యమ్మ, భగవంతమ్మ, సుశీల పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఆశయాలను సాధించాలి..



**పానగల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**దేశ విముక్తి కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ ఆశ టీవీయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి డంగు కుర్మయ్య, మండల కమిటీ సభ్యులు పెద్ద హనుమంతు పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని కేతేపల్లి గ్రామ పంచాయతీ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 116వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సేవలో యువత ముందుండాలన్నారు. నీతి కోసం, అవి నీతి, అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. భగత్ సింగ్ అమర్ హై, ఇంక్విలాబ్ జిందా బాద్, భగత్ సింగ్ ఆశయాలను సాధిస్తాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామశాఖ మాజీ కార్యదర్శి అంజి, పెద్ద హనుమంతు, చిన్న హనుమంతు, కుర్వ హనుమంతు, చిన్న రాముడు, చిన్న కుర్మయ్య, రామాంజనేయులు, వెంకటయ్య, నరసింహ, ఎల్లమ్మ, శంకరమ్మ, సుమిత్ర, అలివేల తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్ సభను జయప్రదం చేద్దాం..

**మార్కెట్ కమిటీ ఛైర్మన్ పలుస రమేష్‌గౌడ్**



**వనపర్తి క్రైం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** నేడు వనపర్తిలో నిర్వహించు మంత్రి కేటీఆర్ భారీ బహిరంగ సభను జయప్రదం చేద్దామని వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పలువ రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం వనపర్తి పట్టణంలోని బీ.ఆర్.ఎస్.కే.వీ కార్మిక సంఘాలు హమాలీ యూనియన్, సివిల్ సప్లై గోదాం హమాలి యూనియన్, తోపుడు బండ్లు హమాలి యూనియన్, పాత పట్టణ మహేలీ యూనిచన్, దడవాయి యూనియన్, మెకానిక్ సంఘాల సభ్యులందరు సభ కు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయకుమార్, కౌన్సిలర్ ఉంగ్లం తిర్మల్, ఆయా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## కుల వ్యవస్థను నిర్మూలిద్దాం..

**సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా మండల కార్యదర్శి దేవదానం**



**చిన్నచింతకుంట, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** కుల వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కార్యదర్శి దేవదానం పిలుపునిచ్చారు. సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కమిటి పిలుపు మేరకు గురువారం మండల పరిధిలోని లాల్‌కోట గ్రామంలో కులమత విద్వేషాలకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన మండల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ కుల వ్యవస్థ, కుల పీడనలకు వ్యతిరేకంగా 150 సంవత్సరాల క్రితం జ్యోతిరావుపూలె సత్యశోధ సమాజ్ ఏర్పాటు చేశారని, కుల నిర్మూలన, మూఢాచారాలకు, దళితులను అంటరాని వ్యక్తులుగా వెట్టి మనుషులుగా చూస్తున్న మనువాద, కులవాదులకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్మించారన్నారు. మహిళలకు సైతం రిజర్వేషన్లు వారికి విద్యాభ్యాసం కోసం సతి సవిత్రిభాయి ఎంతో కృషిచేసి పాఠశాల నెలకొల్పి మహిళలకు విద్యాభ్యాసాన్ని అందించారని ఆయన తెలిపారు. కుల పీడన అణిచివేతలకు వ్యతిరేకంగా సాంఘిక ఉద్యమాల ద్వారా చైతన్యం కలిగించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపికెఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఆర్‌ఆర్ మన్యం, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి సాంబశివుడు, బిసిసి నాయకులు బాలు, అరుణోదయ జిల్లా అధ్యక్షులు చంద్రన్న, నాయకులు వెంకటన్న, రాజు, నాగరాజు, చెన్నప్ప, స్కైలాబ్, శేఖర్, నాగన్న, లక్ష్మినారాయణ, పెద్దఆశన్న, బాలయ్య, పర్వతాలు, మండల నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరవీరులకు క్షమాపణ చెప్పి మోడీ అడుగుపెట్టాలి..!!

- ప్రధాని మోడి తన ప్రాభవం కోసమే పాలమూరుకు రాక..
- పాలమూరుకు ఏం ఒరగబెట్టారని మోడీ వస్తున్నారు..?
- భూత్పూర్‌లో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ఆల ధ్వజం..

**భూత్పూర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తించిన ప్రధాని మోడీ తెలంగాణ అమరవీరులకు క్షమాపణ చెప్పిన తర్వాతే తెలంగాణ గడ్డపై అడుగుపెట్టాలని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రధాని నరేంద్ర మోడీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణకు ఏమి చేయని ప్రధాని మోడీ తెలంగాణ గడ్డపై ఏం మొహం పెట్టుకుని వస్తున్నారని ప్రశ్నించారు. గురువారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి భూత్పూర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రదాని మోడి తెలంగాణ రాక కేవలం ఆయన ప్రాభవం కోసమేనని అన్నారు. ప్రధాని గడిచిన తొమ్మిదిన్నరేళ్ల కాలంలో తెలంగాణకు ఒరగబెట్టిందేమి లేదని స్పష్టం చేశారు. పక్క రాష్ట్రాలైన కర్నాటక, ఆంధ్రప్రదేశ్‌ల ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇచ్చి వెనకబడిన పాలమూరు, రంగారెడ్డి జిల్లాల ప్రజలు, రైతుల ప్రయోజనం కోసం తమ సీఎం కేసీఆర్ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మిస్తే కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ సర్కార్ అడుగడుగునా అడ్డంకులేర్పర్చిందని ఆరోపించారు. దేశంలో ప్రతిరాష్ట్రానికి నదోవయ మెడికల్ కాలేజి ఉంటే తెలంగాణకు మాత్రం మోడీ ఒక్క మెడికల్ కాలేజి మంజూరు చేయలేదన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే సీఎం కేసీఆర్ నేతృత్వంలో కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో 75ఏళ్లుగా ఏ రాష్ట్రంలో జరగనంత అభివృద్ధి జరిగిందన్నారు. ప్రదానికి పాలమూరు జిల్లా పట్ల తగిన చిత్తశుద్ధిలేదని అన్నారు. తెలంగాణ పట్ల ప్రధాని మోడీ సవతితల్లి ప్రేమను చూపుతున్నారని విమర్శించారు. మోడీ తనంతటతానే విశ్వగురుగా ప్రకటించుకున్నారని ఆరోపించారు. తెలంగాణపై విషం కక్కుతూ కపటప్రేమను ఒలకబోస్తున్నారని అన్నారు. ఇక్కడి నాయకులకు జిల్లా పట్లగానీ, తెలంగాణ పట్లగాని తగిన చిత్తశుద్దిలేద ని విమర్శించారు. ఇక్కడి మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ పాలమూరు ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దని కేంద్రానికి లేఖలు రాశారని అన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

తెలంగాణను తెలంగాణ ప్రజల్ని, తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు ముందుగా మోడీ క్షమా పణలు చెప్పాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు., చెక్‌డ్యాం నిర్మాణాలలోను, కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలకు జాతీయ అవార్డులు ప్రకటించి నేడు తెలంగాణను కించపరిచే విధంగా మాట్లాడడం ఎంతవరకు సబబని ఎమ్మెల్యే ఆల ప్రశ్నించారు. అవార్డులిచ్చేది వారే.. రివార్డులిచ్చేది వారేనని ఎమ్మెల్యే ఆల ఎద్దేవా చేశారు. విలేకరుల సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, ఎంపిపి ఛైర్మన్ కదిరే శేఖర్‌రెడ్డి, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ, ముడా డైరెక్టర్లు సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, మూస సాయిలు, మండల రైతు బంధు అధ్యక్షుడు కొత్తమొల్గర నర్సింహులు గౌడ్‌తో పాటు నాయకులు సత్తూర్ నారాయణ గౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి, బాలకోటి, బోరింగ్ నర్సింహులు, కోఆప్షన్ సభ్యులు అజీజ్. తాటిపర్తి సర్పంచి ఆకుల వెంకటయ్య, సత్తూర్ సురేష్ గౌడ్, గడ్డం రాములు, గడ్డం ప్రేమ్, మాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ వేడుకలు..

**- గ్రామంలో జులుస్ కార్యక్రమంలో - అన్నదాన కార్యక్రమం...**

**కల్వకుర్తి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**మిలాద్ ఉన్ నబీ వేడుకలను ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. మొహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని బారా రబ్బీల్ అవ్వల్ రోజున ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబీ వేడుకలను ప్రతి ఏటా మస్జీద్‌లలో అంగరంగా వైభవంగా నిర్వహించుకుంటారు. బుధవారం రాత్రి మస్జీద్‌లను విద్యుద్దీపాలతో శోభయామనంగా అలంకరించి ప్రత్యేక నమాజ్‌లను చేపట్టారు. కల్వకుర్తి మున్సిపాలిటితో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మిలాద్ ఉన్ నబీ వేడుకలను ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో చేపట్టారు. ఆయా మస్జీద్‌లలోని మత గురువులు మొహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని మొహమ్మద్ ప్రవక్త యొక్క జీవిత చరిత్రను వివరించారు. బారా రబ్బీల్ అవ్వల్ రోజున ముస్లిం సోదరులు ప్రతి ఏటా మొహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను నిర్వహించుకుంటారని వారు పేర్కొన్నారు. ప్రవక్త బోధనలు సమాజంలో ఐకమత్య స్ఫూర్తిని పెంచాయని వారు సూచించారు. మొహమ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో మనందరం శాంతి, సహజీవనం, సోదర భావంతో మెలుగాలని వారు కోరారు. ప్రతి ఒక్కరు సర్వత్రా సుఖ, సంతోషాలతో వర్ధిల్లాల్లని ప్రత్యేక బోధన గావించారు. మస్జీద్‌లో మత గురువు గురించి బోధించిన సందర్భంగా మస్జీద్ కమిటీల ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా



చిన్నారులకు బహుమతులను ప్రధానం చేస్తున్న మస్జీద్ కమిటీ సభ్యులు



మార్చాల గ్రామంలో జులూస్ నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

సన్మానించారు. మొహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని గురువారం ముస్లిం సోదరులు జులూస్ నిర్వహించారు. ముస్లింలు పెద్ద సంఖ్యలో జెండాలు చేతబట్టి నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. మొహమ్మద్ ప్రవక్త సూక్తులను బోధిస్తూ జులూస్ కార్యక్రమం కల్వకుర్తి పట్టణంలోని పుర వీధుల గుండా, గ్రామాల్లోని పురవీధుల గుండా నిర్వహించారు. అనంతరం ఆయా మస్జీద్‌ల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మార్చాల గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో చిన్నారులచే అధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులకు మస్జీద్ కమిటీ తరుపున బహుమతులను అందించారు. కార్యక్రమంలో కల్వకుర్తి నాయకులు తాహేర్‌అలీ, ఏజాస్, సత్తార్, మక్సూద్, ఫారుఖ్, మక్బూల్, షాన్‌వాజ్‌ఖాన్, జహీర్, నాసర్, సాజీద్, అంజద్‌ఖాన్, అరిఫొద్దిన్, యాహియాఖాన్, మసూద్, సోఫి, ఖుద్దుస్, మహమూద్, అఖీల్, మొహమ్మద్, మార్చాల మస్జీద్ మౌలానా అక్రమ్ బాబా, మార్చాల ముస్లిం మైనార్టీ సోదరులు ఖాజామైనుద్దీన్, నజీరొద్దిన్, నిజామొద్దిన్, ఖాజా, నిజాం సర్కార్, యూసుఫ్, జాఫర్ హుస్సేన్, తాజుద్దిన్, షఫీ, ఇర్ఫాన్, ఖాదర్, ఇర్ఫాన్ సిద్ధిచ, యాఖుబ్, ఖాజా (డాన్), వహిద్, లాల్‌మొహమ్మద్, రఫి, సాజీద్‌పాషా, అన్వర్, నజీర్, అక్రమ్, అరిఫ్, అక్రమ్, ముస్తాఫా, ఫేరోజ్, బాబు తదితరులు ఉన్నారు.

## 32.3 పీట్లకు చేరిన కోయిల్‌సాగర్ నీటిమట్టం..

- 4 ఈంచులు వస్తే షెట్టర్లు తెరిచే అవకాశం
- కోయిల్‌సాగర్‌వైపు కృష్ణమ్మ పరుగులు
- ప్రాజెక్టునుండి ఆయకట్టుకు నీటి సరఫరా నిలిపివేత

**దేవరకద్ర, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల కోయిల్‌సాగర్ ప్రాజెక్టులో గురువారం సాయం త్రం నాటికి నీటిమట్టం 32.3 ఫీట్లకు చేరింది. దీంతో ప్రాజెక్టు నిండుకుండలా కనిపిస్తుంది. తీలేర్ పంప్‌హౌజ్ ద్వారా కృష్ణ జలాలను కోయిల్‌సాగర్‌కు తరలిస్తు న్నారు. ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు నీటిని కూడ సరఫరాను నిలిపి వేశారు. ప్రాజెక్టులో నీరు పాత అలుగు స్థాయిని 20 రోజుల క్రితమే దాటిపోయింది. దీంతో ప్రాజెక్టు వద్ద సంబందిత అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. ప్రాజెక్టులో కనుచూపుమేర నీరే కనిపిస్తుంది. చల్లని గాలి, చుట్టూ పర్వతాలు.. నీటి అలలు... ప్రాజెక్టు వద్దకు వచ్చే పర్యాటకులను మైమరపిస్తున్నాయి. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ఇంకా 4 ఈంచులు మేర నీరు వచ్చి చేరితే ప్రాజెక్టు షెట్టర్లను తెరుస్తారు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వచ్చింది. ప్రాజెక్టును చూడటానికి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడ క్రమేపి పెరుగుతుంది.



నీటితో కళకళలాడుతున్న కోయిల్‌సాగర్

## అర్హులకు అందని గృహాలక్ష్మి..

**నిజమైన లబ్దిదారులకు ఇల్లు కేటాయించాలి**

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** మక్తల్ నియోజకవర్గం దాసరిదొడ్డి గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన గృహలక్ష్మి పథకాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. నిజమైన గుడిసెలలో పాడుబడ్డ ఇళ్లలో ఉండే వారికి ఇవ్వకుండా తమ అనుచరులకు తమ వారికి గృహలక్ష్మి ఇల్లు కేటాయించడం ఎంతవరకు సమంజసమని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్.లక్ష్మినారాయణ, మడుగు రాఘవేంద్రప్ప, అధికార పార్టీకే కాకుండా గ్రామంలో ఉండే ఓ వ్యక్తికి అనుకూలంగా గృహలక్ష్మి కేటాయించడం ఎంతవరకు సమంజసమని అన్నారు. కనీసం గ్రామం లో ఉండే కొంతమంది టిఆర్ఎస్ కార్యకర్తలకు కూడా తెలియకుండా లిస్టు తయారు చేశారని అన్నారు. స్థానికంగా ఉన్న స్పెషల్ ఆఫీసర్ పంచాయతీ సెక్రెటరీ ఒక బిఆర్ఎస్ కార్యకర్తతో కుమ్మక్కై వారు నడు స్తున్నారని తక్షణమే వారిని సస్పెండ్ చేసి నిజమైన వారికి, అర్హుల కు గ్రామస్థాయిలో తిరిగి సర్వే చేసి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. బహిరంగంగా గృహాలు లేనివారు దాసరిదొడ్డి గ్రామంలో 20 నుండి 30 మంది ఉన్నారు. అలాంటి వారికి ఇల్లు కేటాయిం చాలని కోరారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని నిజమైన వారికి గృహ లక్ష్మి పథకం అమలయ్యే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ నిజమైన ఇల్లులేని వారి ఆధ్వర్యంలో కార్యక్ర మాలు చేపడతామని వారు ఒక ప్రకటనలో తెలిపారు.



విలేఖరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



బేస్మెంట్ వరకు నిర్మించుకుని వదిలేసిన ఇల్లు

## శ్రీశ్రీశ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీ అనంత పద్మనాభస్వామి వ్రతం సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు. నియోజకవర్గంలో సకాలంలో వర్షాలు పడి రైతులకు మంచి పంటలు వచ్చి రైతులు ఆర్థికంగా ఎదగాలని అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి రాజారెడ్డి, జడ్పీటిసి ప్రభాకర్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, కౌన్సిలర్ నాగిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ విష్ణు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాంరెడ్డి, అజయ్, నరసింహారెడ్డి, నరెందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వెంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే

## 30న ఉచిత,మెగా వైద్య రక్తదాన శిబిరాలు..

**ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా కార్యక్రమాలు**

**దేవరకద్ర, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** దేవరకద్రలో ఈ నెల 30న ఉచిత, మెగా వైద్య రక్తదానశిబిరాలను నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా స్థానిక శ్రీనివాస గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో ఈ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం 10గంటలకు హైద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రి అధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరంతో పాటు రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. కావున నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోరారు.


## కౌకుంట్లలో అన్నదానం..



**దేవరకద్ర, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మిలాద్-ఉన్-నబి పర్వదిన వేడుకల సందర్భంగా స్థానిక జామియా మజీద్ ఆవరణలో మండల ప్రముఖ సామాజిక వేత్త షేక్ అబ్దుల్‌జాహంగీర్ అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొని భోజనాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు అన్నదాన నిర్వహకుడు షేక్ అబ్దుల్‌జాహంగీర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## రక్తదానమహాదానం..

**రెడ్ క్రాస్ ఛైర్మన్ ఖాజా కుతుబుద్దీన్**



**వనపర్తి క్రైం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** రక్తదానం ప్రాణదానం లాంటిదని రెడ్ క్రాస్ ఛైర్మన్ ఖ్వాజా కుతుబుద్దీన్ అన్నారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని ముస్లిం మైనారిటీ యూత్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం విజయవం తమైంది. జిల్లా కేంద్రంలోని ప్రముఖ ప్రజావైద్యశాల సీనియర్ సిబ్బంది జహీర్ అహ్మద్ నేతృత్వంలో 22 మంది ముస్లిం మైనారిటీ యూత్ నాయకులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన యువకులను రెడ్ క్రాస్ ఛైర్మన్ ఖాజా కుతుబుద్దీన్ అభినందించి ఎండి. మహబూబ్, ఎండి. ఆరిఫ్, చాంద్, ఎండి. హబీబ్, ఎండి. రిజ్వాన్, ఎండి. గౌడ్, ఎండి. ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ విద్యాలయానికి ఎంపికైన విద్యార్థి



**వెల్దండ, సెప్టెంబర్28 ప్రభాతవార్త:**మండల కేంద్రానికి చెందిన కూన శృతిక్ సిద్ధార్థ వట్టెం నవోదయ విద్యాలయానికి 6వ తరగతిలో ఎంపికయ్యారు. శృతిక సిద్ధార్థ ప్రస్తుతం కల్వకుర్తి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. నవోదయలో సీటు రావడం పట్ల విద్యార్థి తల్లిదండ్రులు కూన భాగ్యలక్ష్మి స్కైలాబ్, రాష్ట్ర పుడ్ కమిషన్ ఛైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం..



**వెల్దండ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**మండలంలోని నారాయణపూర్ గ్రామంలో టీఎండీఎఫ్ ఫండ్స్ ద్వారా మంజూరైన రూ. 5లక్షల నిధులతో నూతన సీసీ రోడ్డు పనులను గురువారం వైస్ ఎంపీపీ శాంతి గోపాల్‌నాయక్ భూమి పూజచేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పర్చడమే తమ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు లక్ష్మితో పాటు గ్రామస్తులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మాటలు విని మోసపోకండి...

మొదటి పేజీ తరువాయి భాగం..

ట్యాంకర్స్ ద్వారా తాగునీటిని అందించానని గుర్తించారు. దాదాపుగా సుమారు 12వేలమందికి ఉచితడ్రైవింగ్ లైసెన్స్ అందజేశామని గుర్తు చేశారు. పేదల కడుపు నింపడానికి కేవలం రూ. 5లకే ఉచిత మర్రన్న క్యాంటీన్‌ద్వారా అందజేస్తున్నామన్నారు. ప్రజలు అభివృద్ధికి పట్టాం కట్టాలని పేర్కొన్నారు. ఆయాగ్రామాల్లో ఎమ్మెల్యే నిర్వహించిన మర్రన్న పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, బోనాలతో స్వాగతాలు పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## కేటీఆర్ పర్యటనకు సర్వం సిద్ధం..!

మొదటి పేజీ తరువాయి భాగం..

రూపాయలతో నిర్మించబడిన పీర్ల గుట్ట దగ్గర రెండు పడక గదుల 296 ఇండ్లు ప్రారంభోత్సవం చేయనున్నారు. 5.75 కోట్లతో నూతనంగా నిర్మించబడిన సురవరం సాహితి కళాభవనం, రూ. 20 కోట్లతో నిర్మించిన నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనం ప్రారంభోత్సవం చేస్తారు. 48.50 కోట్లతో వనపర్తి నుండి పెబ్బేరు కు పోయే బీటీ రోడ్డు శంకుస్థాపన చేయనున్నారు. వనపర్తి మున్సిపాలిటీలో అంతర్గత రోడ్లు, డ్రైన్స్‌కు 15కోట్ల రూపాయలతో శంకుస్థాపన చేయనున్నారు. కోటిరూపాయలతో నిర్మించబడిన సెగ్రికేషన్ షెడ్, రూ. 25.52 కోట్లవ్యయంతో బాలుర, బాలికల కొరకై జేఎన్‌టియు హాస్టల్ భవనమునకు శంఖుస్థాపన చేస్తారు. అనంతరం సాయంత్రం 4.00 గంటలకు పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జిల్లా ప్రజలకు ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలియజేశారు. అదనపు కలెక్టర్ యస్. తిరుపతి రావు, సంబధిత శాఖల అధికారులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

# ఎర్రవల్లి కొత్త మండల ఏర్పాటుకు అధికారుల కసరత్తు

- వారంలోగా కార్యాలయం ప్రారంభానికి సన్నాహాలు
- పంచాయతీ ఎన్నికల తర్వాతే ఎంపిడిఓ కార్యాలయం ఏర్పాటు




**ఇటిక్యాల, సెప్టెంబరు28 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఇటిక్యాల మండలంలో కొత్తగా మరో ఎర్రవల్లి మండలాన్ని ఏర్పాటు చేస్తూ గతనెల ఆగస్టు 28వ తేదీన రెవెన్యూశాఖ జాయింట్ సెక్రెటరీ రాంసింగ్ అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాంకు జిఓ కాపీని విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే ప్రభుత్వం కొత్తగా ఎర్రవల్లి మండలం ఏర్పాటు చేయడంతో ఎర్రవల్లి పాత గ్రామంలో ఉన్న గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభం చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత ఎంపిడిఓ కార్యాలయం ప్రారంభించేందుకు అవకాశం ఉంటుందని ఎంపిడిఓ రాఘవ వివరించారు. కొత్తగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎర్రవల్లి మండలంలో 11 రెవెన్యూ గ్రామాలు ఏర్పాటు చేయగా మొత్తం 15 గ్రామ పంచాయతీలు ఉండగా 5 గ్రామాలు వివిధ గ్రామ పంచాయతీలకు ఆమ్లెట్ గ్రామాలుగా ఉండనున్నాయి. అయితే ఇప్పటికే ధరణి పోర్టల్‌లో కొత్త ఎర్రవల్లి మండలంలోకి వచ్చే గ్రామాల భూముల వివరాలు కొత్త మండల పరిధిలోకి రావడం, మరోవైపు వచ్చేనెల 10వ తేదీలోగా సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుండడంతో ఈలోగా కొత్తగా ఎర్రవల్లి మండల కేంద్రంలోని బిసి కమ్యూనిటి హాల్‌లో తహసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. అయితే ప్రస్తుతం గ్రామ పంచాయతీ నుండి జిల్లా కలెక్టర్‌కు ఆ భవనాన్ని అప్పగిస్తే ఆ తర్వాత తహసిల్దార్ కార్యాలయం అధికారికంగా అందులో ప్రారంభించనున్నట్లు తహసిల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. కొత్తగా ఎర్రవల్లి మండలంలో 15 గ్రామ పంచాయతీలు విలీనం కానుండగా ఎర్రవల్లి, వల్లూరు, బట్లదిన్నె, వేముల, కోదండురం, పుటాన్‌దొడ్డి, జింకలపల్లి, కొండేరు, ధర్మవరం, రాజశ్రీ, గార్లపాడు బి.వీరాపురం, శాసనూల్, షేక్‌పల్లి, బీచుపల్లి, తిమ్మాపురం గ్రామ పంచాయతీలు కొత్త ఎర్రవల్లి మండలంలోకి వెళ్లనున్నాయి. వీటిలో 11 రెవెన్యూ గ్రామాలుగా గుర్తించారు. మండలాలు ప్రారంభమైనప్పటి నుండి ప్రస్తుతం ఇప్పటివరకు మండలంలో 29 గ్రామ పంచాయతీలు 6 ఆమ్లెట్ గ్రామాలు ఉండగా పెద్ద మండలం కావడం మండల కేంద్రానికి వెళ్లాలంటే దాదాపు పలు గ్రామాల ప్రజలు 30 కి.మీ దూరం ప్రయాణించాల్సి ఉంటుండగా జాతీయ రహదారి సెంటర్‌లో ఉన్న ఎర్రవల్లి గ్రామ పంచాయతీని కొత్త మండలంగా ఏర్పాటు చేసుకునేందుకు సమీప గ్రామాల ప్రజాప్రతినిధులు, ప్రజలు ఏకతాటిపైకి వచ్చి గత ఏడాది ఆగస్టు, సెప్టెంబర్ నెలలో పాదయాత్ర, రైలు నిరాహార దీక్షలు 15 రోజులపాటు కొనసాగించారు. ప్రజల ఆకాంక్షనుదృష్టిలో ఉంచుకుని అలంపూర్‌ఎమ్మెల్యే అబ్రహాం ముందుకు వచ్చి ముఖ్యమంత్రి, కెసిఆర్, ప్రభుత్వ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ కొత్తగాఎర్రవల్లి మండలం ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే కృషి చేశారు. ఎర్రవల్లిని కొత్త మండలంగా ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే కృషి చేశారు. ఎర్రవల్లి కొత్తమండలాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు రావడంతో వారం రోజుల్లోగా తహసిల్దార్ కార్యాలయాన్నిప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు కొనసాగిస్తున్నారు.

## ఆశ వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలి


సమ్మె నిర్వహిస్తున్న ఆశా వర్కర్లు

**ఉండవెల్లి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో నిరవధిక సమ్మెతో సిఐటియు జిల్లా నాయ కురాలు బి.నరసింహ మాట్లాడుతూ ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ. 18 వేలు అమలు చేయాలని ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఆశాలకు, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, రిటైర్డ్‌మెంట్, బెనిఫిట్స్ 5 లక్షలు, ప్రమాదభీమా సౌకర్యం ఐదు లక్షలు ఇవ్వాలనిఅన్నారు. సిఐటియు మండల కార్యదర్శి యు.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆశా వర్కర్లు 28 వేల మంది హెల్త్ డిపార్టుమెంట్‌లో పని చేస్తున్నారు. వీరందరు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారని రాష్ట్రంలో పేద ప్రజానీకానికి ఆరోగ్య సేవలు అందిస్తున్నారు. వారికి కనీస వేతనం అమలు చేయకుండా పట్టించుకోక పోవడం అన్యాయమన్నారు. ఆశా వర్కర్స్ నిరవధిక సమ్మెకు మద్దతుగా తెలుపుతూ సెంట్రింగ్ యూనియన్ పాల్గొన్నారు. కార్యక్రమంలో కృష్ణ, సైదు భాష, మధు, నాగరాజు, ఆశావర్కర్లుఅమ్ములమ్మ, పుష్పావతి, వెంకటేశ్వరమ్మ, మదనమ్మ, రాజమ్మ, పద్మావతి, వరలక్ష్మి, భాగ్యమ్మ పాల్గొన్నారు.

## వినాయకుడిని దర్శించుకున్న జడ్పీ ఛైర్‌పర్సన్


జడ్పీ ఛైర్‌పర్సన్ సరితను సన్మానిస్తున్న దృశ్యం

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు28 ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలోని నేతాజీ నగర్ టిటి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి విఘ్నేశ్వరుడిని కాంగ్రెస్ పార్టీ తాలూకా కో ఆర్డినేటర్ జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిర్వాహకులు వారికి తీర్థప్రసాదాలు అందించారు. నిర్వాహకులు జడ్పీ ఛైర్‌పర్సన్ సరితను శాలువాతో సన్మానించారు. యూత్ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, ఇమ్మానుయేల్, ఆంజనేయులు, సత్యం, రాము పాల్గొన్నారు.

## వినాయకునికి ప్రత్యేక పూజలు


వినాయకుడి వద్ద పూజలు నిర్వహిస్తున్న స్నిగ్ధారెడ్డి

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు28 ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలోని 36వ వార్డులో వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా ప్రధాన కార్యదర్శి డికె స్నిగ్ధారెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్నిగ్ధారెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరు ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించి వినాయక చవితి వేడుకలు అందరు కలిసి జరుపుకోవాలని అన్నారు. ప్రజలందరు అన్ని రంగాలలో దినదినాభివృద్ధి చెందాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెమలికొండ వేణుమాధవ్, కౌన్సిలర్ రజక జయశ్రీ నరసింహ, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర్‌రెడ్డి, బిజెవైఎం ప్రధాన కార్యదర్శి తరుణ్, బిజెవైఎం నాయకులు అరుణ్, ఈశ్వర్, లడ్డురాజు పాల్గొన్నారు.

## గణనాథుని దర్శించుకున్న సింగిరెడ్డి వాసంతి

**అడ్డాకుల, సెప్టెంబరు28 ప్రభాతవార్త:** అడ్డాకుల మండలం బలీదుపల్లి కన్మనూరు గ్రామాలలో పర్యటించిన మంత్రి సింగిరెడ్డి సతీమణి వాసంతి నేడే జరిగే కెటిఆర్ బహిరంగ సభ గురించి బిఆర్‌ఎస్ పార్టీ శ్రేణులకు జన సమీకరణ గురించి దిశా నిర్దేశం చేశారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. అనంతరం బలీదుపల్లి దేవాలయంలో మట్టి గణపతిని స్థానిక మహిళలతో కలిసి దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాలయంలో మట్టి గణపతి చాలా విశేషంగా ఉన్నదని మట్టి గణపతిని పెట్టి పూజిస్తే గ్రామంలో ప్రకృతిని కాపాడటం చాలా శుభసూచకం అన్నారు. స్థానిక మహిళలు పసుపు, కుంకుమ సమర్పించడం జరిగింది. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేణుమాధవ్, స్థానిక సర్పంచ్ పద్మనరసింహ, ఉపసర్పంచ్ రాధిక, ఎంపిటిసి గణేష్, సింగిల్ విండో డైరెక్టర్ రాజవర్ధన్‌రెడ్డి, గ్రామ యూత్ ప్రెసిడెంట్‌శివ, నాయకులుయాదయ్యసాగర్, వెంకటేష్, శ్రీధర్, కరుణాకర్ గౌడ్, రవిందర్‌రెడ్డి, ఆంజనేయులు, ఇబ్రహీం, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న జిల్లా సెషన్ జడ్జి



**అడ్డాకుల, సెప్టెంబరు28 ప్రభాతవార్త:** అడ్డాకుల మండలం కందూరు రామలింగేశ్వరస్వామిని జిల్లా సెషన్ జడ్జి పాపిరెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. ఆలయ కమిటి ఛైర్మన్ రమేష్‌గౌడ్ జిల్లా జడ్జి పాపిరెడ్డి మేళతాళాలతో పూర్ణకుంభ స్వాగతంతో ఆహ్వానించి ఆలయ అర్చకులు పూజలచే ఆశీర్వదించారు. అనంతరం ఆలయ సాంప్రదాయ ప్రకారంజడ్జికిసన్మానం చేశారు. దేవాలయ ఛైర్మన్ రమేష్‌గౌడ్, స్థానిక ఎస్సై మాధవరెడ్డి, పాలక మండలి సభ్యులు రమేష్‌యాదవ్, చంద్రమౌళియాదవ్, రామకృష్ణ, శ్రీశైలం, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత: కేసు నమోదు

**చిన్నచింతకుంట, సెప్టెంబరు28 ప్రభాతవార్త:** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆర్.శేఖర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని సీతారాంపేట గ్రామ సమీపంలో గల మన్నెవాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లతో పాటు యజమానులైన తెలుగు మధు, కైసర్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## కాంగ్రెస్ సీనియర్ నేత రంగారెడ్డి మృతికి పలువురి సంతాపం


రంగారెడ్డి మృతదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే ఆల, ఒబేదుల్లా కొత్వాల్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మల్లురవి

**భూత్పూర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** భూత్పూర్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు కరివెన గ్రామ మాజీ సర్పంచి గడ్డం రంగారెడ్డి బుధవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు నేతలు కరివెన గ్రామా నికి వెళ్లి రంగారెడ్డి మృతి పట్ల తీవ్రసంతాపం తెల్పడంతో పాటు రంగారెడ్డి భౌతికకాయానికి పూలమాలలు వేసి శ్రద్దాంజలి ఘటించారు. ఎమ్మెల్యే వెంట భూత్పూర్ మున్సిపల్ ఛైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్, ఎంపిపి ఛైర్మన్ కదిరే శేఖర్‌రెడ్డితో పాటు నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, తూము శ్రీనివాస్ రెడ్డి, సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, మూస సాయిలు, మండల రైతు బంధు అధ్యక్షుడు నర్సింహులు గౌడ్, ఆకుల వెంకటయ్య, బాలకోటి, సత్తూర్ సురేష్‌గౌడ్ తదితరులున్నారు. రంగారెడ్డి మృతదేహానికి టీపీసీసీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మల్లురవి, డీసీసీ మాజీ అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, భూత్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పూలమాలలు వేసి శ్రద్దాంజలి ఘటించారు. కాంగ్రెస్ పార్టీకి రంగారెడ్డి సేవల్ని కొనియాడారు. వారు రంగారెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హరియా నాయక్, లక్ష్మికాంత్‌రెడ్డి, మణ్యం పాల్గొన్నారు.

## అయిజను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి


ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**అయిజ, సెప్టెంబరు28 ప్రభాతవార్త:** అయిజను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని గురువారం పట్టణానికి విచ్చేసిన అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.విఎం అబ్రహాంకు స్థానిక మున్సిపల్ కౌన్సలర్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అయిజ పట్టణం విద్య, వైద్య ఉపాధి వాణిజ్య రంగాలలో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అభివృద్ధి చెందిన మండలం అయిజ జనాభాపరంగా అయిజ పట్టణం చుట్టు అతి సమీపంలో 80 గ్రామాల ప్రజలు ప్రతిరోజు నిత్యం అయిజ పట్టణానికి వివిధరూపాల్లో, వివిధ పనుల కొరకు వస్తుంటారు. అంతేకాకుండా అయిజ మండల కేంద్రానికిఅతి చేరువలోగట్టు, మల్దకల్, వడ్డేపల్లి, రాజోలి మండలాలు ఉండడం అన్ని విధాలుగా అనుకూలంగా ఉండడం చేత అయిజను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడం వల్ల పరిపాలనాపరంగా ప్రజల సౌకర్యార్థం అన్నిరకాల ప్రభుత్వ కార్యాలయాలుప్రజలకు అందు బాటులో ఉంటాయి. ప్రస్తుతం అలంపూర్ అయిజ వివిధ గ్రామాల నుండి 100 కి.మీ.దూరంలో ఉంటుంది. అన్ని అర్హతలు సౌకర్యాలుఉన్న అయిజ పట్టణాన్ని రెవెన్యూ డివిజన్‌ఏర్పాటుచేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పిఎసిఎస్ డైరెక్టర్లు, రైతు సమన్వయ సమితి సభ్యులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నేటి కేటీఆర్ పర్యటనకు తరలిరండి

### -దేవరకద్ర ఎమ్మెల్యే ఆల పిలుపు


భూత్పూర్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల

**భూత్పూర్, సెప్టెంబర్28, ప్రభాతవార్త:** శుక్రవారం వనపర్తి జిల్లాలోను, దేవరకద్ర నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో పర్యటిస్తున్న రాష్ట్ర ఐటి, పురపాలకశాఖ మంత్రి, బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు పర్యటనను పార్టీ శ్రేణులు, నాయకులు, అభిమానులు జయప్రదం చేయాలని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే ఆల భూత్పూర్‌లో మీడియాతో మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ ఈ నెల 29న వనపర్తి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిం చేందుకు వస్తున్నారని, ఇదేవిధంగా దేవరకద్ర నియోజక వర్గంలోని కొత్తకోట మండలం సంకిరెడ్డిపల్లిలో 40ఎకరాలలో ఆయిల్ ఫాం కంపెనీకి సహకరించి శంకుస్థాపన చేస్తున్నారని నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి మంత్రి కేటీఆర్‌కు అఖండ స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ ఛైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షుడు కొత్తమొల్లగ నర్సింహులు గౌడ్‌తో పాటు నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు. వచ్చే నెల 4న రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి టి హరీశ్‌రావు దేవరకద్ర నియోజక వర్గంలో పర్యటిస్తున్నారని, మదనాపురం మండల కేంద్రంలో 133 డబుల్ బెడ్ ఇళ్ల ప్రారంభోత్సవం, దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి, కొత్తకోట మండల కేంద్రంలో 30పడకల ఆసుపత్రి నిర్మాణానికి, సంకిరెడ్డిపల్లి రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తారని, కొత్తకోట మంత్రి హరీశ్‌రావు భారీ బహిరంగసభ ఉంటుందని ఎమ్మెల్యే ఆల తెలిపారు. మంత్రుల పర్యటనలకు భారీ ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

## సామూహిక హనుమాన్ చాలీసాలో పాల్గొందాం!

**చిన్నచింతకుంట, సెప్టెంబరు28 ప్రభాతవార్త:** అక్టోబర్ 1న మండల కేంద్రంలోని విక్టరీ పాఠశాలలో నిర్వహించనున్న సామూహిక హనుమాన్ చాలీసా పారాయణంలో పాల్గొనాలని విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు చింతకాయల శివయ్య కోరారు. గురువారం స్థానిక శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో సామూహిక హనుమాన్ చాలీసా కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. మన సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం ఎంతో దోహదపడుతుందని ఆయన తెలిపారు. అక్టోబర్ 1న బజరంగ్‌దళ్‌శౌర్య జాగరణ బైకు ర్యాలీ ఉంటుందని ఈర్యాలీలో ప్రతి హిందువుపాల్గొనాలని ఆయన కోరారు. ఈ పారాయణంలో మండలంలోని ఆయా గ్రామాల నుంచి దేవస్థాన కమిటీలు, భజన మండల్లు, ధార్మిక సంస్థలు, అయ్యప్ప, శివ, హనుమాన్ మాలధారులు, యువకులు, భారీగా తరలివచ్చి విశ్వహిందూ పరిషత్ మాజీ అంతర్జాతీయ అధ్యక్షులు అశోక్‌సింగల్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ధార్మిక కమిటి సభ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విశ్వహిందూ పరిషత్ నాయకులు

## ఫొటో ఎక్స్పో ఎగ్జిబిషన్ గోడపత్రిక విడుదల


గోడపత్రికను విడుదల చేస్తున్న సిఐ

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు28 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో గురువారం హైదరాబాద్‌లో వచ్చేనెల 6,7,8 తేదీలలో జరిగే ఫొటో ఎక్స్పో ఎగ్జిబిషన్ గోడపత్రికను గద్వాల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, టౌన్ ఎస్సై శ్రీకాంత్, రూరల్ ఎస్సై ఆనంద్, ఎస్సై అబ్దుల్ సుకూర్, ఫొటో వీడియో గ్రాఫర్స్ జిల్లాఅధ్యక్షుడు ఎస్.ఎస్‌శేఖర్ గోడపత్రికను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేష్, శ్రీను, మల్లి, కృష్ణ, గౌస్, ప్రశాంత్, రాజు, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాతలే ప్రాణదాతలు


రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, అల్విదాన్ మస్జీద్ కమిటీల ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని మున్సిపల్ ఛైర్మన్ ఎద్మ సత్యం, వైస్ ఛైర్మన్ షాహెద్, లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన యువకులను వారు అభినందించారు. రక్తదానం చేయడంపై ప్రజల్లో ఉన్న అపోహలను వీడాలని, రక్తదానం చేయడం ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఆపదలో ఉన్న వారికి రక్తం అందించడం వల్ల రక్తదాతలు ప్రాణదాతలుగా నిలుస్తామన్నారు. రక్తదాన శిబిరంలో 45 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసినట్లు క్లబ్ పీఆర్ఓ పాష తెలిపారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ ఫాస్ట్ రీజియన్ ఛైర్మన్ బావండ్ల వెంకటేష్, సభ్యులు కటిక శ్రీనివాస్‌రెడ్డి, ఖాదర్, జహీర్, వాజీద్, తాహేర్‌అలీ, ఆనంద్, మసూద్, సత్తార్, సోఫి, అంజాద్ ఖాన్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ

**పెబ్బేరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** మహ్మద్ ప్రవక్త పుట్టినరోజు మిలాద్ ఉన్ నబీ పురస్కరించుకుని జామా మస్జీద్, మైనార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి జాగరణ చేసి గురువారం ఉదయం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దీనికి ముఖ్య అతిధిగా మత గురువు సయ్యద్ మక్దుమ్ మొహిద్దీన్ హాజరై మాట్లాడుతూ..మహ్మద్ ప్రవక్త జీవితం మానవుల కోసం శాంతిని కోరుకుంటుందన్నారు. ప్రవర్త అందరికీ ఆదర్శమనని ఇలాంటి పండుగలు ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. అనంతరం ముస్లిం మైనార్టీ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జామా మస్జీద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్‌ఎస్ నేత నరేందర్‌చారి జన్మదిన వేడుకలు


బిఆర్‌ఎస్ నేత నరేందర్‌చారి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు28 ప్రభాతవార్త:** పట్టణంలోని సత్య సాయి ఆలయం వద్ద బిఆర్‌ఎస్ నాయకులు, మాజీ ఎంపిటిసి నరేందర్ చారి 73వ జన్మదినాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కాగా ఆయన సమక్షంలో కేక్ కట్‌చేసి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. దాదాపు 300ల మందికి పైగాఅన్నదానం చేశారు. కార్యక్రమంలో నేతలు శ్రీనివాస్‌గుప్తా, బి.కొండయ్య, రాజుల ఆశిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మన్ నరసింహగౌడ్, చంద్రకాంత్‌గౌడ్, అనుగొండ శ్రీనివాసులు, గవినోళ్ల జైపాల్‌రెడ్డి, శరణప్ప, నాగరాజు, ఆలయ కమిటి సభ్యులు భాస్కర్, శుభోదయ రాములు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బోడ్కె అంబదాసురావు, రవికుమార్, విశ్వబ్రాహ్మణ సభ్యులు రవికుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా సర్ధార్ భగత్ సింగ్ జయంతి


భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** స్వాతంత్ర సమరయోధులు సర్ధార్ భగత్ సింగ్ 116వ జయంతి ఉత్సవాలను కల్వకుర్తి మండలంలో అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల సమ్మె శిబిరం వద్ద ఘనంగా నిర్వహించారు. ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్ కె.వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా నాయకులు జీ.కృష్ణారెడ్డితో పాటు ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ ఉద్యోగులు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బ్రిటీష్ పరిపాలన నుంచి భారతదేశాన్ని విముక్తి చేయడంలో భగత్‌సింగ్ పాత్ర అనిర్వచనీయమైనదని, అతి చిన్న వయస్సులో దేశం కోసం భగత్‌సింగ్, భగత్‌సింగ్ మిత్రులు రాజగురు, సుఖదేవ్‌లను బ్రిటీష్ ప్రభుత్వంచే ఉరి తీయబడ్డారని ఆయన గుర్తు చేశారు. వారి త్యాగ ఫలాలను నేడు మనం అనభవిస్తున్నామన్నారు. కార్యక్రమంలో శివలీల, మాధవి, అరుణ, అలివేలు, జయమ్మ, జహేద, రఫికసుల్తాన, సుభద్ర, వరలక్ష్మి, నిర్మల, నాగమణి తదితరులు ఉన్నారు.

## ఘనంగా మొహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవం


నమాజ్ చేస్తున్న ముస్లిం సోదరులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో మొహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వ హించారు. బుధవారం రాత్రి జామియా మస్జీద్‌లో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జామియా నిజామీయా హైదరాబాద్‌కు చెందిన అలీం మౌలానా మొహ మ్మద్ ఖాజా మొయినుద్దిన్ నక్ష్ బంది అధ్యాత్మిక ప్రసంగాన్ని వినిపిం చారు. మొహమ్మద్ ప్రవక్త సూచించిన బోధనలు అనుసరిస్తే అల్లా కృపకు పాత్రులు అవుతామన్నారు. ఇస్లాం మతం పవిత్రమైనదని, అల్లా మన కోసం అన్ని సృష్టించారని, అల్లా కోసం మన ప్రవక్త సూచించిన దారిలో నడుస్తూ మానవజన్మను సఫలీకృతం చేసుకోవాలన్నారు. దీంతో పాటు మొహమ్మద్ ప్రవక్త జీవిత విశేషాలను వివరించారు. అనంతరం పలు అధ్యాత్మిక కార్యక్రమాలతో జాగరణ మహోత్సవం ముగిసింది. గురు వారం ఉదయం మొహమ్మద్ ప్రవక్తకు చెందిన వస్తువులు ఆసార్ ఏ ముబారక్ ప్రదర్శన ఉంచారు. మస్జీద్ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**నేడు శోభయాత్ర:** మొహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శుక్రవారంమధ్యాహ్నం2 గంటలకు శోభయాత్ర నిర్వహిస్తున్న ట్లు మస్జీద్ కమిటీ అధ్యక్షులు జైనులాబుద్దిన్ తెలిపారు. శుక్రవారం నమాజ్ అనంతరం జామ మస్జీద్ నుంచిపట్టణ పురవీధుల గుండా ఈశోభ యాత్ర వెళ్లికాంప్లెక్స్ పైజెండాఆవిష్కరణతోకార్యక్రమాలుముగుస్తాయని తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**అడ్డాకుల, సెప్టెంబరు28 ప్రభాతవార్త:** అడ్డాకుల మండలం కందూరు గ్రామానికి చెందిన బోయబుడ్డన్న అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న మండల జడ్పీటిసి రాజశేఖర్‌రెడ్డి మృతిపట్ల విచారణ వ్యక్తం చేశారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతిమ సంస్కారాల నిమిత్తం రూ. 5 వేల ఆర్థిక సాయం పంపగా స్థానిక నాయకులు మృతుని స్వగృహానికి వెళ్లి పార్థీవదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో రామలింగేశ్వర దేవాలయ ఛైర్మన్ రమేష్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, లక్ష్మయ్య, మోహన్, చలమారెడ్డి, రాములుయాదవ్, తిరుపతయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.


మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

# భక్తి శ్రద్ధలతో మిలాద్ ఉన్ నబి

- మహబూబ్‌నగర్, జడ్చర్లలో భారీ ర్యాలీ
- పాల్గొన్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మహబూబ్‌నగర్‌లో ర్యాలీలో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, జడ్చర్లలో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా గురువారం ముస్లిం సోదరులు మిల్ ఉన్ నబీ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంతోపాటు జడ్చర్లలో పెద్ద ఎత్తు ముస్లింలు భారీ ర్యాలీ నిర్వహించారు. మహబూబ్‌నగర్‌లో కౌమి ఏక్తా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరాస్తా వద్ద వచ్చిన ర్యాలీకి ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ స్వాగతం పలికారు. అనంతరం షాసాబ్‌గుట్ట వరకు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింసోదరులకు మంత్రి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జడ్చర్లలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముస్లిం సోదరులకు మిల్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. జడ్చర్లలో సిగ్నల్ గడ్డ వద్ద అంబేద్కర్ చౌరాస్తాలో ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. మతసామరస్యంగా పండుగలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మత పెద్దలు, ముస్లింలు పెద్ద ఎత్తు పాల్గొన్నారు.

## గద్వాల జిల్లాలో జోరందుకున్న ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న రంజిత్‌కుమార్

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో నడిగడ్డ ప్రాంతమైన గద్వాల నియోజకవర్గంలో రాజకీయ వేడి రసవత్తరంగా కొనసాగుతుంది. ఇప్పటికే నడిగడ్డ హక్కుల పోరాట సమితి వేదికగా ప్రజా సమస్యలపై అనేక రకాల పోరాటాలు చేస్తూ ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకగా బహుజన నాయకుడు గొంగళ్ల రంజిత్‌కుమార్ గద్వాల నియోజకవర్గంలో 2 లక్షల 40 వేల మందికి పైగా ఉన్న ఓటర్లను గద్వాల, గట్టు, ధరూర్, మల్దకల్, కేటిదొడ్డి మండలాల వారిగా గ్రామ గ్రామాన ఎస్సీ, ఎస్టీ మైనార్టీ పేద వర్గాల ప్రజలను ఐకమత్యం చేసి ప్రజలను చైతన్యం చేస్తూ పెద్ద ఎత్తున తమ పోరాటాన్ని ముందుకు కొనసాగిస్తున్నారు. ఇదే సందర్భంలో గొంగళ్ల రంజిత్‌కుమార్‌కు ఓటుబ్యాంకు బలంగా ఉండడంతో వచ్చే ఎన్నికల్లో గద్వాల నియోజకవర్గం నుండి గట్టి పోటీని ఇవ్వనున్నట్లు జిల్లా ప్రజల్లో టాక్ వినిపిస్తుంది. 70 ఏళ్ల క్రితం నుండి ఇప్పటివరకు గద్వాల ప్రాంతం బంగ్లా పాలకుల చేతుల్లో బందీ అయిపోయిందని డా.బిఆర్ అంబద్కర్ ఇచ్చిన ఓటు అనే బలమైన ఆయుధంతో బంగ్లా పాలకులకు బుద్ధి చెప్పి నడిగడ్డలో స్వచ్ఛ గద్వాలగా తీర్చిదిద్దడానికి చదువుకున్న వ్యక్తిగా తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి అలాగే జిల్లా ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన గొంగళ్ల రంజిత్‌కుమార్‌కు అవకాశం ఇస్తే గద్వాల రూపురేఖలు మారతాయని, జిల్లా ప్రజలు చర్చించుకుంటున్నారు.

## అంగన్వాడి ఉద్యోగుల సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం



**అమరచింత, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలంగాణ అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు నాగేంద్రమ్మ అన్నారు. అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తు గురువారం అమరచింత మండల తహసీల్దార్ కార్యాలయం ముందు 18వ రోజు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగుల వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు అమలు చేయడంలో వైఫల్యం చెందిందని ఆమె అన్నారు. అలాగే 18 రోజులుగా సమ్మె చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోవడం బాధాకరమని ఆమె ఆవేదన ఇవ్వాలని సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కనీస వేతన చట్టం అమలు చేయాలని ఆమె కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. లేనిచో అంగన్వాడి ఉద్యోగుల సమ్మెను ఉధృతం చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు. పరిమళ, రాధిక, వజ్రమ్మ, వెంకటేశ్వరమ్మ, బాలేశ్వరి శశికళ, అంగన్వాడి హెల్పర్స్ పద్మ, నిర్మల పాల్గొన్నారు.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR RED HILLS, AT HYDERABAD.**
**ABR.CF.NO: 180 OF 2023.**

Between:-
**M/S Margadarsi Chit Fund Private Limited,** Hyderabad Branch, Rep By Its Foreman/Branch Manager.
**...Petitioner/Disputant**
And
**Mr. Kethavath Santhosh Kumar & Others**
**...Respondents/Opponents.**

**Opponent No.01:** Mr. Kethavath Santhosh Kumar, S/o Kethavath Rupla, A/A: 31 Years, Occ:Transport Business, R/o H.No: 5-59, Pallumidi Thanda, (V) Balanagar (M) Mahabubnagar Dist.
**Opponent No.02:** Mr. Kethavath Gopal, S/o Kethavath Rupla, A/A: 52 Years, Occ: Transport Business, R/o H.No.5-12, Pallumida Thanda (V) Balnagar (M) Mahabubnagar Dist.
**Opponent No.03:** Mr. Sabhavat Thakoor S/o Sabhavat Kistya, A/A: 42 Years W/as: Driver-Grade -II, Emp.Code. 221081, T S R T C, CBS, Afzalgunj, Hyderabad-500012. R/o H.No. 5-31, Palugumeedi Thanda, (V) Balanagar (M) Mahabubnagar Dist.
**Opponent No.04:** Mrs. Gundla Prameela, W/o Gundla Kumar Swamy, A/A: 31 Years, Occ: Proprietor, M/s Prameela Kirana Store, R/o H.No: 2-6, Kethireddypally (V) Balanagar (M) Mahabubnagar Dist.
**Opponent No.05:** Mr. Kangu Ram Bhupal, S/o Kangu Jangaiah, A/A: 46 Years, Occ: Prop, M/s Nandini Tent House, R/o H.No:18-403/19, New City Enclave, Opp:Indian Gas, Parigi Road, Shadnagar Ranga Reddy Dist.
**Opponent No.06:** Mrs. Kethavath Pallavi, Kethavath Santhosh Kumar, A/A: 31 Years, Occ: Transport Business, R/o H.No:5-59, Pallumidi Thanda, (V) Balanagar (M) Mahabubnagar Dist.
**Opponent No. 07:** Mr.Vajagouni Upendar Goud S/o Vajagouni Ranganna Goud A/A: 46 Years, Occ: Proprietor, First Aid Center, Station Road, R/o H.No:5-10, Railway Station Road, Balanagar (V&M) Mahabubnagar Dist-509202.
**...Respondents/Opponents**

Please take notice that the above Dispute is filed against you for recovery of **Rs.1,80,166/-** (Rupees One Lakh Eight Thousand One Hundred And Sixty Six Only) and the same is posted to **10/10/2023** for your appearance before the Office of Deputy Registrar of Chits/Arbitrator, RED HILLS, at Hyderabad at 11.00 A.M. If you fail to attend the Office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will be heard and decided exparte.

// By Order Of The Deputy Registrar Of Chits/Arbitrator //

**Sd/- FOREMAN BRANCH MANAGER FOR DISPUTANT COMPANY**

## అందమైన నగరంగా మహబూబ్‌నగర్..!

మొదటి పేజీ తరువాయి భాగం..

త్వరలో పూర్తవుతాయని మంత్రి పేర్కొన్నారు. రోడ్లకు ఇరువైపులా అందమైన పెద్దపెద్ద మొక్కలను కూడా నాటి పచ్చదనాన్ని పెంచుతున్నామన్నారు. విశాలమైన రోడ్లు, అందమైన జంక్షన్లు, వివిధ రకాల మొక్కలు, సెంట్రల్ లైటింగ్‌తో పట్టణంలోని రోడ్డు అందంగా ముస్తాబవుతున్నాయని మంత్రి తెలిపారు. మంత్రి వెంట రాష్ట్ర కన్స్యూమర్ ఫోరం కార్పోరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, మున్సిపల్ చైర్మన్ కెసి నర్సింహులు, మార్కెట్ కమిటి చైర్మన్ రెహమాన్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ ప్రభుత్వానికి మా మద్దతు

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వెంటే ఉంటాం..
- బిఆర్ఎస్ పార్టీలో చేరిన ఉరుకొండ మండల కాంగ్రెస్, బిజెపి నాయకులు
- గిరిజన బాలికల వసతిగృహం ప్రారంభం

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీలోకి నిరంతరాయంగా వలసల పరంపర కొనసాగుతున్నదని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్లలోని ఎమ్మెల్యే నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఉరుకొండ మండలం నర్సంపల్లి గ్రామానికి చెందిన పలువురు వార్డు సభ్యులతో సహా కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన సుమారు 100 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. నూతన సభ్యులకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బిఆర్ఎస్ పార్టీకే ఓటు వేస్తామని, అభివృద్ధి సంక్షేమ కల్పిస్తున్న పార్టీకే మద్దతుగా ఉంటామని తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత 9



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



గిరిజన బాలికల వసతి గృహాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఏళ్లలో సీఎం కెసిఆర్ పాలనలో రాష్ట్రం బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని ప్రతి గడపకు చేరుతున్నాయని అన్నారు. ప్రతి ఇంటికి నల్ల ద్వారా తాగునీరు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, నేడు మన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. అన్ని పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు, నాయకులు మద్దతుగా నిలవాలని కోరారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని, కష్టపడి పార్టీ అభ్యున్నతికి మరింత కృషి చేయాలన్నారు.

**గిరిజన బాలికల వసతి గృహం ప్రారంభం:** జడ్చర్ల మున్సిపాలిటీ 24 వార్డు క్లబ్ రోడ్డులో గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో రూ. 1.70 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహాన్ని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ కోడుగల్ యాదయ్య, డిసిఎంఎస్ ఛైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ దోరేపల్లి లక్ష్మి రవిందర్, నాయకులు రామ్మోహన్, శ్రీశైలం యాదవ్, నాగిరెడ్డి, సుదర్శన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల రూపకల్పనయే ప్రభుత్వ ధ్యేయం

- అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం అబ్రహాం


**అయిజ, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల రూపకల్పనయే ప్రభుత్వ ధ్యేయంగా పని చేస్తున్నామని అలంపూర్ ఎమ్మెల్యే డా.వి. అబ్రహాం పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని ఎక్లాస్‌పూర్ గ్రామంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాల నూతన భవనంతోపాటు ఆధునీకరణ పనులు పూర్తయినందున వాటిని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు వేదికను గ్రామ సర్పంచ్ సునిత ఆంజనేయులు, ఎంపిపి నాగేశ్వర్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో గ్రామాలు అభివృద్ధి చెందాయని అన్నారు. అలాగే గత 70 సంవత్సరాలలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతులకు పేదలకు పెద్ద పీట వేసిందని ప్రధానంగా రైతుబంధు రైతుభీమా కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్, దళితబంధు, బిసి బంధు పథకాలు కాకుండా 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తూ రైతులను ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం పచ్చదనంగా ఉండేందుకు ఇక సాగునీటి ప్రాజెక్టులు తీసుకువచ్చి లక్షల ఎకరాల్లో పంట పొలాలకు నీరందిస్తున్నామన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మరో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని ఇతర పార్టీల కల్లబొల్లి మాటలు నమ్మవద్దని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులుసుంకపురం రాముడు, బింగిదొడ్డి ఎంపిటిసి చిన్న రాముడు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు, ఆ గ్రామ బిఆర్ఎస్ నాయకులు, రైతులు ప్రజలు పాల్గొన్నారు.



పాఠశాల నూతన భవనం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

# మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు: ఎమ్మెల్యే బీరం

**చిన్నంబావి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** రాష్ట్రంలో మత్స్యకారుల జీవితాల్లో వెలుగు నింపడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని చేప పిల్లలను పెంచి వివిధ రిజర్వాయర్లు, చెరువులు, నదులలో మత్స్యకారుల కోసం నాణ్యమైన చేపల పెంపక కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం చిన్నంబావి మండలం చెల్లెపాడు గ్రామంలో కృష్ణానదిలో ప్రభుత్వ మత్స్యశాఖ ఆధ్వర్యంలో 26 లక్షల చేప పిల్లలను వదలడం జరిగింది. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నీలి విప్లవం మొదలైందని తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో ఉచిత చేప పిల్లల పంపిణీ చేపట్టారన్నారు. చెరువుల్లో నీలి విప్లవం మొదలైందని, మిషన్ కాకతీయతో చెరువులను పునరుద్దరించుకుని, చెరువుల్లో చేపపిల్లల్ని వదలడం ద్వారా మత్స్యకారుల జీవితాల్లో కొత్త వెలుగులు నిండాయన్నారు. ముఖ్యమంత్రి చేపట్టిన చేప పిల్లల పంపిణీ కార్యక్రమం మంచి ఫలితాలనిస్తుందన్నారు. దీనితో మాంసం ఉత్పత్తిలో తెలంగాణ ఐదవ స్థానంలో ఉందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన నడుస్తుందని సామాన్యులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అందులో భాగంగానే రైతు రుణ మాఫీ, రైతుబంధు, దళితబంధు, బిసి బంధు, మైనార్టీ బంధు, వృద్ధులకు పెన్షన్ల పెంపు కార్యక్రమం, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిరుపేదలకు ఆరోగ్య విషయంలో అపన్న హస్తం అందిస్తున్నామని ఆయన అన్నారు. కొందరు ప్రతిపక్ష నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తూ ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లు అనేక చిల్లర మల్లర ప్రచారాలు చేస్తూ ప్రభుత్వాన్ని పలుచన చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని ఇది ఎప్పటికి జరగదని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా మత్స్యశాఖ ఎడి రెహమాన్, మండల ఎంపిపి సోమేశ్వరమ్మ, జడ్పీటిసి కెసిరెడ్డి వెంకటరణమ్మ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదన్నయాదవ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పల్లెమధు, రామస్వామి, నరసింహ, చక్రవర్తి, ఎంపిటిసిలు, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



చేప పిల్లలను కృష్ణానదిలో వదులుతున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

# మైనార్టీ సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గద్వాల నియోజకవర్గంలోని మైనార్టీల ఆత్మీయ సమావేశానికి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. మత పెద్దలు ఎమ్మెల్యేకు శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. ముస్లిం మతపెద్దలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని ముస్లింలకు తగిన ప్రాధాన్యత లభిస్తుంది. సీఎం కెసిఆర్ ముస్లింల కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది. అదేవిధంగా ఈ మామూలు మోజాన్లకు గౌరవించే వారికి గౌరవ వేతనం పెంచడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ నేతృత్వంలో ముస్లిం సోదరుల సంక్షేమం కోసం పెద్దపీట వేయడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న అనేకమైన సంక్షేమ పథకాలలో ముస్లిం సోదరులకు ప్రత్యేకంగా ముస్లిం కొరకు షాదీ ముబారక్, మైనార్టీలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నారని అదేవిధంగా మైనార్టీలు మహిళల కుట్టు మిషన్లు అందిస్తూవారు కూడా ఆర్థికంగా ఎదగాలని కృషి చేస్తున్న ఏకైక నాయకుడు కెసిఆర్ అని గర్వంగా చెప్పారు. పేద ముస్లిం సోదరులు వారి పిల్లలను చదివించడం కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారు ఇబ్బంది పడకుండా మైనార్టీ గురుకుల పాఠశాల మైనార్టీ కళాశాలలు ఏర్పాటు చేసి వారు కూడా ఉన్నతస్థాయి చదువు చదువుకునే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుంది. అదేవిధంగా విదేశాలలో చదువుకునే విద్యార్థుల కోసం లక్ష వేలు ఇరవై రూపాయలు ప్రభుత్వమే ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ బాబర్, జడ్పీ కో ఆప్షన్ మెంబర్, మల్దకల్ మండలకో ఆప్షన్ మెంబర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకటరాములు, కోడిగుడ్ల సలాం, ఖలీల్, సీసాల పాషా, మోబిన్, మాము జాన్, రెహమాన్, ఫయాజ్, ఇమ్రాన్, ముస్లిం మత పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల లబ్ధి కోసమే జిల్లాకు మంత్రి రాక

**పెబ్బేరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికలలో లబ్ధి పొందేందుకే వనపర్తి జిల్లాకు మంత్రి కేటీఆర్ వస్తున్నారని యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాయలంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ..గ్రూప్ 1 పరీక్ష రద్దు, ఇస్తామన్న నిరుద్యోగ భృతి, మెగా డీఎస్సీ పై మంత్రి కేటీఆర్ స్పందించాలన్నారు. ఎంతోమంది విద్యార్థిల బలిదానాల వల్ల తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంటే నేడు బాగుపడింది మాత్రం కేసీఆర్ కుటుంబమేనని మండిపడ్డారు. పదమూడు వేల పైచిలుకు టీచర్ పోస్టు ఖాళీ ఉంటే అయిదు వేల పోస్టులు వేశారని డీఎస్సీ అప్లికేషన్ రుసుము వెయ్యి రూపాయలు చేశారని ఇస్తామన్నా నిరుద్యోగ భృతి గ్రూప్ 1 పరీక్ష రద్దు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్పు వెంటనే విడుదల చేయాలని తెలిపారు, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం ఖాయమని ఆరు గ్యారెంటీ హామీలతో యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా యువతకు భరోసానిస్తామని తెలిపారు. మైనార్టీ మండల ప్రెసిడెంట్ ఎండి షాబాదీన్ మాట్లాడుతూ మైనార్టీలకు ఉన్న 9 శాతం రిజర్వేషన్లు 12 శాతంగా చేస్తామని హామీ ఇచ్చి ఓట్లు దండుకోవడం జరిగిందని మళ్లీ లక్ష రూపాయలు మైనార్టీలకు రుణాలు ఇస్తామని చెప్పి మాయమాటలు చెబుతూ మైనార్టీ సామాజిక వర్గాన్ని మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి తేజ గౌడ్, శ్రీరంగాపురం మండల యూత్ అధ్యక్షులు చిన్న గౌడ్, తోమలపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.శివ, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ మండల నాయకుల గంధం సాయి ప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు గంధం సాయి ప్రసాత్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వల్లపురెడ్డి హేమంత్ రెడ్డి, ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షుడు పి అనిల్, టౌన్ అధ్యక్షులు నవీన్, రాంపురం గ్రామ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

# గంగమ్మ ఒడికి గణనాథులు

- గణనాథులకు బైబై గణేషా చెబుతున్న భక్తులు
- పూజలందుకున్న గణనాథులకు కృష్ణానదిలో నిమజ్జనం
- కృష్ణానదిలో నీరు లేకపోవడంతో నిమజ్జనానికి ఇబ్బందులు
- పోలీస్, రెవెన్యూ, గజ ఈతగాళ్లు, పంచాయతీరాజ్ శాఖ అధికారుల విధులు



బీచుపల్లి కృష్ణానది బ్రిడ్జిపై నుండి గణనాథులను నిమజ్జనం చేస్తున్న దృశ్యం

**ఇటిక్యాల, సెప్టెంబరు28 ప్రభాతవార్త:** వినాయక చవితిని పండగను పురస్కరించుకుని ఈనెల 18వ తేదీన మండపాలలో గణనాథులు పూజకు కొలువుదీరారు. భక్తుల నుండి పూజలందుకున్న గణనాథులను బీచుపల్లి కృష్ణానదిలో నిమజ్జనం చేసి బైబై గణేశా అంటూ భక్తులు వీడ్కోలు పలుకుతున్నారు. మండల పరిధిలోని బీచుపల్లి కృష్ణానదిలో పూజలందుకున్న గణనాథులను ఇప్పటికే జోగులాంబ గద్వాల జిల్లా, ఇటిక్యాల, మానవపాడు, వనపర్తి, పెబ్బేరు, కొత్తకోట, పాత ఉమ్మడి పాలమూరు, ఇతర చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తుల నుండి పూజలు అందుకున్న గణనాథులను 3,5,7,9 రోజులలో భక్తులు గణనాధులను నిమజ్జనం నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందుకు తగ్గ ఏర్పాట్లను కృష్ణానది దగ్గర భారీ క్రేన్లు, విద్యుత్ సౌకర్యం, గజ ఈతగాళ్లు, పోలీస శాఖ, రెవెన్యూశాఖ, పంచాయతీరాజ్‌శాఖ, వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్నారు. కాగా గురువారం 11వ రోజు కావడంతో పాత పాలమూరు ఇతర ప్రాంతాల నుండి ట్రాక్టర్లపై తీసుకొచ్చి బీచుపల్లి కృష్ణానదిలో పూర్తిస్థాయిలో నీరు లేకపోవడం వలన గణనాథుల విగ్రహాలను పై నుండి వేసి నదిలో నిమజ్జనం చేస్తున్నారు. ఈ సమయంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా బీచుపల్లి బ్రిడ్జి పై అన్నిశాఖల ఉద్యోగులు విధులు నిర్వహిస్తూ వారికి సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఇప్పటివరకు 500లకు పైగా గణనాథులు కృష్ణానది నిమజ్జనం జరిగి ఉంటుందని అధికారులు తెలిపారు. పై తేదీలలో గణనాథుని నిమజ్జన కార్యక్రమంలో పోలీస్‌శాఖ నుండి సిఐరాజు, ఎస్సై అశోక్‌బాబు, సిబ్బంది, రెవెన్యూశాఖ నుండి అధికారులు మత్స్యశాఖ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లు, పంచాయతీరాజ్ శాఖఆధ్వర్యంలో సిబ్బంది గణనాథుల నిమజ్జన కార్యక్రమంలో విధులు నిర్వహించారు. భక్తుల నుండి పూజలందుకున్న గణనాధులు బీచుపల్లి కృష్ణానదిలో కావలసినంత నీటిపారుదల లేకపోవడంతో భక్తులకు సంతోషం లేకుండా పోయిందని చెప్పవచ్చు.

## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు**

**వనపర్తిప్రతినిధి, సెప్టెంబర్28, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న సమస్యలను మంత్రులు పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు డిమాండ్ చేశారు. వీపనగండ్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఆయా గ్రామాల్లో గిరిజనుల సాగు చేసుకున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని సాగు చేస్తున్న బీసీ, ఎస్సీలకు కూడా పట్టాలి ఇవ్వాలన్నారు. కలెక్టరు, ఎస్పీ కార్యాలయ నిర్మాణానికి తమ తరతరాల సాగు భూములను పేదలిస్తే వారికి నేటికి ఇంటి స్థలాల పట్టాలు ఇవ్వలేదన్నారు. రుణమాఫీ అవుతున్న తిరిగి రైతాంగానికి బ్యాంకు అధికారులు అప్పుటు ఇవ్వడం లేదన్నారు. వీపనగండ్ల ఐఓబి బ్యాంకులో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని కృష్ణానది తీర వెంట భూములకు నాటి పట్టాదారు వారసులకే ఎక్సెల్ పట్టాలి ఇవ్వాలని పిఆర్..ఆర్ఆర్ ప్రాజెక్టు ప్రారంభం మూలంగా తగ్గాయన్నారు ప్రాజెక్టు రిజర్వాయర్లో భూములు కోల్పోయిన రైతాంగానికి శాశ్వతంగా రైతుబంధు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజావాణి లో వచ్చిన మూడు దశాబ్దాలు అవుతున్న ఒకసారి కూడా బ్యాంకు రుణమాఫీ మహిళల, వ్యవసాయ కూలీలకు కూడా రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలు రాష్ట్ర మంత్రులతో సహా, ఉన్నతాధికారులకు వేతనాలు, జీతాలు పెంచుతారు కానీ వ్యవసాయ కూలీలకు 1948 చట్టం ప్రకారంగా కూలి రేట్లు ఇప్పటికీ ఒకసారి కూడా పెంచలేదన్నారు కూలి రేట్లు పెంచుతున్నట్లుగా జీవో తీసుకురావాలన్నారు.

## కేటీఆర్ మహాసభను విజయవంతం చేయండి

**వనపర్తిప్రతినిధి, సెప్టెంబర్28, ప్రభాతవార్త:** శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగే కేటీఆర్ భారీ బహిరంగ సభను వీపనగండ్ల మండల కేంద్రం నుండి ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, రైతుబంధు సమితి సమన్వయ అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ముంత మల్లయ్యయాదవ్, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్ ప్రజలనుకోరారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ అధ్యక్షులుగా కల్వకుంట్ల తారకరామారావు ఎన్నో అభివృద్ధి పనులు చేశారని పురపాలక, ఐటి రంగాన్ని ఎంతో అభివృద్ధి చేసి యువతకు ప్రైవేటు కంపెనీలలో చాలా ఉద్యోగాలు కల్పించారని అన్నారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ మంత్రిగా సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ రంగం ఎంతో అభివృద్ధి చెందిందని, రైతులకు రైతు భీమా రైతు బంధు అమలు చేస్తూ రైతు పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొంటున్నారని ఈ సందర్భంగా మంత్రిని అభినందించారు. వనపర్తి కేంద్రంలో జరిగే పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వస్తున్న కేటీఆర్ సభకు ప్రజలు మహిళలు, యువతి యువకులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నియంతృత్వ పాలనకు చరమగీతం పాడాలి



**అచ్చంపేట, సెప్టెంబర్28 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న కుటుంబ నియంతృత్వ పాలనకు చరమగీతం పాడేందుకు బీజేపీ ప్రధాని నరేంద్ర మోడీ పాలమూరు జిల్లాలో అడుగు పెట్టనున్నారని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. గురువారం అచ్చంపేట మండలంలో బూత్ అభియాన్‌లో భాగంగా మండల అధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో హాజీపూర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు లచ్చిరెడ్డి, రామచంద్రయ్య, అచ్చంపేట నియోజకవర్గ నాయకులు శ్రీకాంత్ భీమాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బూత్ కమిటీలను పరిశీలించడం, వివిధ మోర్చాల పనితీరుపై పర్యవేక్షణ నిర్వహించారు. అక్టోబర్ 1న మహబూబ్‌నగర్ భూత్పూర్‌లో నిర్వహించే మోడీ బహిరంగ సభకు కార్యకర్తలు సన్నద్ధమై సభను విజయవంతం చేయాలన్నారు. ఎన్నికల శంఖారావం పూరించబోతున్న బహిరంగ సభకు లక్షల సంఖ్యలో జనసమీకరణ చేసి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రేణయ్య, నాయకులు బాలకృష్ణయాదవ్, పత్యానాయక్, కురుమూర్తి, ప్రదీప్‌రెడ్డి, కృష్ణ, శంకర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్‌కు ఘన సన్మానం

**కల్వకుర్తి, సెప్టెంబర్28 ప్రభాతవార్త:** వెల్దండ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన గోళి శ్రీనివాస్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్‌గా నియమించింది. గురువారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్‌లు గోళి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా ఆయన నివాసంలో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. గోళి శ్రీనివాస్‌రెడ్డిని సన్మానించిన వారిలో కండె జగతయ్య ఉన్నారు.